# మీరా



ఎస్.ఆర్.కె. శర్మ

మీరాకేసి చిరునవ్వుతో చూశాను.
"ఎన్నో స్కూళ్ళు ఇన్‌స్పెక్షన్ చేశాను. కాని
మీ స్కూలు అన్నిటిలోకి మెరుగుగా ఉండడం
నా కెంతో సంతోషంగా ఉంది" అన్నాను.
"థాంక్స్" అని ముక్తసరిగా కృతజ్ఞత వెల్ల
డించుకొంది మీరా.
"గత అయిదేళ్ళుగా కూడా నేను చెబుతూవస్తున్న
దదే - మీకూ తెలుసుగా!"
"అదంతా మీకు మాపై ఉన్న అభిమానం..."
మీరాకేసి సూటిగా చూశాను. బ్రతుకుతెరువు
కోసం పనిచేసే వ్యక్తిలా కనిపించలేదామె.
అయినా స్కూలు - దాని అభివృద్ధికోసం ఆమె
చేస్తున్న నిరంతర కృషి మాత్రం నా మనస్సుకు
బాగా నచ్చింది.
"ఈ వూరినుంచి ఇంకోచోటికి బదిలీకావాలా?"
ఆ మాటలకు తల అడ్డంగా తిప్పింది మీరా.
"ఈ వూరి విద్యార్థులంటే నా కెంతో యిష్టం.
వాళ్ళకు పాఠాలు చెబుతూ కాలం గడపడంలో న
కెంతో తృప్తివుంది ముఖ్యంగా గ్రామస్థులుకూడ
నన్నెంతగానో గౌరవిస్తున్నారు. అలాంటపుడ
ఇంకో చోటికి బదిలీ అయిపోవాలని నా కెంద
కుంటుంది...?"
మీరాకంటె ముందు వచ్చిన ప్రధానోపాధ్య
యిను లందరూ మూడు నెలలు తిరిగీ తిరక్క
ముందే బదిలీ కావాలని అప్లికేషను పెట్టుకొనేవాళ్లు
అయినా మీరా అక్కడే వుండిపోవడానికి అం
బలవత్తరమైన కారణ మేమైవుంటుందా అనిఆల
చించసాగేను నా వాలకం పసిగట్టింది కాబో
నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఆమె మాటలు వినబడాయి.
"ఏదో ఆలోచిస్తున్నట్లున్నారే? ఎంతో కాలం
పరిచయమున్నా మీకో విషయం చెప్పకుం
వుంచాను. దయచేసి నన్ను అపార్థం చేసుకోకండి
మా వారికి దూరమై ఏకాకిగా కాలం వెళ్ళబుచ
తున్నాను ఈ విషయం ఎవరికీ తెలీకుండా వుంచా
ఈ వూర్లో. అందుకే యిక్కడేవుండిపోతే మం
దనుకుంటున్నాను."
నాకేం చెప్పాలో తోచలేదు. స్టాక్ రిజిష్ట
తీసుకొని చూడడం మొదలెట్టాను. ఆఫీసంతా అ
ప్రశాంతంగా వుంది. మీరా ఆలోచనలు ఒక
సారిగా పదేళ్ళ వెనుకకు నడిచాయి......

* * *

శోభనంనాడు శ్రీవారియింట్లో జరిగిన సం
టన తనభవిష్యత్తుకు సూచకమనుకొంది. ఆరో
మధ్యాహ్నం తనవాళ్ళంతా ఏదోపనిలో ఎక్కడ
నిమగ్నులయ్యారు. చూడాలని వచ్చినవాళ్ళ
ఒకావిడ "పాపం - యీ అమ్మాయిని చూస్తుం
చాలా జాలివేస్తుంది ...? అందంగానూ చూ
ముచ్చటగానూ వుంది...కాని ఏంలాభం...
అంటుంటే, మరో ఆవిడ "పాపం ... శ్ర
బాబు ఎవరో క్రిస్టియనమ్మాయిని ప్రేమించాడ
వాళ్ళనాన్న ఒప్పుకోలేదట. అతన్ని ఈ అమ్మా
నిచ్చి పెళ్ళిచేశారు."
ఇవన్నీ గదిలోకూర్చొని వినడంతో ఏ
తీయని వూహల్లో తేలిపోతున్నమీరా గ్రుం

పోయింది. ఏదిఏమైనా శ్యాం తనభర్త ... తన్ను తాను సముదాయించుకుని బయటజరుగుతున్న సంభాషణ ఆలకించడానికి ఉద్యుక్తురాలైంది.

"తండ్రి పాతకాలంవాడు. తన కొడుకెవరో, సరాయి కులం పిల్లను చేసుకుంటానంటే యెలా హూరుకుంటాడు...?" అంది మరో ఆవిడ.

"ఔను మరి... నే కూడా విన్నాను... అతను తన క్లాస్‌మేట్‌ని పైగా క్రిస్టియన్‌పిల్లని పెళ్ళాడతా నన్న సంగతి తెలిగానే శ్యాం తండ్రికి హార్ట్ఎటాక్ వచ్చిందట." అని అందుకుంది ఇంకోకావిడ.

"అలాగా... అతను నిజంగా ఆ అమ్మాయినే ప్రేమిస్తే దాన్నే పెళ్ళిచేసుకుంటే సరిపోయేదిగా.. పాపం... మధ్యలో ఈ అమ్మాయిని..." అంది యింకోకావిడ బుగ్గలు నొక్కుకుంటూ.

"అతనేం జేస్తాడు. వాళ్ళ నాన్నగారికి బాగా జబ్బుచేస్తే, దానిమీద డాక్టర్‌కూడా సలహాయిచ్చాడట. వాళ్ళ నాన్నగరిని ఏరకంగానూ విసిగించి ఉద్రేక పరచవద్దని... దాంతో శ్యాం ఒప్పుకోక తప్పింది కాదట." అంది మరొకావిడ.

ఆ మాటలు వింటున్న కొద్దీ మీరాకేదో భయం ఆవరించినట్లైంది. ఆరోజు శోభనం. ఆనాటి రాత్రి "నేను నిన్ను ప్రేమించలేను. ఇదివరకే నేనొకర్ని ప్రేమించాను." అన్న శ్యాం మాటల్లోని అంతర్యం ధ్రువపరచుకుంది. పడుకుని తలుపుదగ్గర చీకట్లో లోలోన ఏడుస్తూ మీరా తెల్లారు ఝామువరకూ మేలుకొనే వుంది ... ఆ వూహల్లో నిద్రా దేవి వడిలో ఒరిగింది తెలియకుండా ... తెల్లారి చూచే సరికి శ్యాం గదిలో లేడు...అతన్నే భర్తగా ఆరాధించాలని నిశ్చయించుకొంది ... అదృష్టం బాగుంటే-తన ఆరాధన ఫలిస్తే...ఆయన ప్రేమించిన అమ్మాయిని క్రమక్రమేపి మరిచిపోడా ... అనుకుంది. అత్తగారు ... ఆ యింట్లోని వారందరూ తన పక్షనే వుంటారనీ ..శ్యాం వారి కోరికలకు వ్యతిరేకంగా నడుచుకోడనీ... ఏవేవో ఊహించింది......

అత్తవారింట్లో ఓ విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకోగలిగింది...కాని ఆమె మామగారు హఠాత్తుగా కన్ను మూయడంతో అక్కడి వారందరూ-"కోడలు వచ్చినవేళ ... ఏమంటూ అడుగు పెట్టిందో ఇంట్లో ... ఇంటి పెద్ద దిక్కు కాస్తా పోయింది.. యింకా ఏమేమి దుష్ట సంఘటనలు జరుగుతాయో..." అంటూ ఆమె అంటేనే బద్ధ వ్యతిరేకత ప్రదర్శించ సాగేరు.

ఇదిలా వుండగా ఒకనాటి రాత్రి శ్యాం ... మీరాతో తాను కలిసి కాపురం చేయలేననీ ... అందుకని ఇల్లు వదలి వెళ్ళిపోతున్నాననీ ... ఒక ఉత్తరం కూడా వ్రాసి టేబిల్‌మీద పెట్టి ఇల్లు వదిలి వెళ్ళడం-మీరా తండ్రి రామనాథం జరిగిన అన్యాయాన్ని తెలుసుకొని మీరాను పుట్టింటికి తీసుకొని వెళ్ళడం - ఒకదాని వెనుక మరొకటి జరిగి పోయాయి.

ఆ తర్వాత యింకొక ఏడాదికల్లా శ్యాం ... తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకొన్నాడని తెలిసింది...యింక దాంతో మీరాకు అతన్ని గూర్చిన ఆశే పోయింది...ప్రైవేటుగా బి. ఏ. కు కూర్చుని పాసై బి. ఇ. డి పూర్తిచేసి టీచరు ఉద్యోగంలో చేరింది మీరా......

సుఖ దుఃఖాలలో వేటికీ అంటకుండా తామరాకు మీద నీటి బొట్టులాగా కాలం గడచ సాగింది. శ్యాం రెండో భార్య బిడ్డను ప్రసవించి యీ లోకం విడిచి పోయినట్లు ఒక రోజు వచ్చిన వార్తతో ఆమె ఉక్కిరిబిక్కిరైంది ఇద్దరు పిల్లలను వదలిపెట్టి ఆమె పోయినందుకు ఓ రకంగా బాధపడ్డది మీరా.

"మీ అమ్మాయిని అత్తగారింటికి పంపించండి. ...ఈ తరుణంలో మీ అల్లుడు ఆమెను తీసుకొని వెళ్ళితే వద్దనడు..." అని చుట్టుప్రక్కల వాళ్ళు మీరా తల్లి దండ్రులని హెచ్చరించారు —

"అతను పట్టి దుర్మార్గుడు. అతని ఇంటికి నా చిన్నారి తల్లిని ఈ జన్మలో పంపించను" అంటూండేవాడు మీరా తండ్రి అడిగినవాళ్ళకు సమాధానంగా —

కాని మీరా తల్లి మాత్రం, "నా చిట్టితల్లి బ్రతికినంతకాలం ఇలా మోడువారిన జీవితం అనుభవించాల్సిందేనా...? భర్త లేనిదయితే మనయింట్లో వుంచుకున్నా పరవాలేదు..." అంది భర్తతో... దానికి సమాధానంగా- "మీరా కేం తక్కువే ... బాగా చదువుకొంది ..పైగా ఉద్యోగంలో చేరింది ... అది దాని కాళ్ళమీద నిలబడుతోంది ..." అన్నాడు ధీమాగా రామానాథం.

ఆ మాటలకు మీరా తల్లి- "జీవితమంటే మీ ఉద్దేశంలో ఇంతేనా...? అందరూ ఆ మాత్రం తెలియకే నంటారా ... పెళ్ళిళ్ళు చేసుకొంటున్నారు...—" అంది వ్యంగ్యంగా—

"అయితే...మీరా ఏమంటుందో కనుక్కో..." అన్నాడు మీరాకేసి చూస్తూ భార్యతో...

"ఆయన అలా ప్రవర్తించడానికి కొన్ని కారణాలు ఉండి వుండొచ్చు నాన్న ... ఆయన్ను గూర్చి విమర్శించే అధికారం నాకుందనుకోను.." అని కొంచెం మౌనం వహించింది మీరా.

"ఇంత జరగాక కూడా మళ్ళీ నువ్వు శ్యాం దగ్గరకు వెళ్తానంటావ్ ... అంతేనా ...?" అన్నాడు రామనాథం కొంచెం కటువుగా—

"ఆయన నా భర్త ... అన్న సంగతి మరుస్తున్నారు-" అంది మీరా ముక్తసరిగా.

కలసివచ్చిన పరిస్థితుల్ని విడవకుండా వినియోగించుకోవాలనీ- భవిష్యత్తు బాగుపడొచ్చనీ దృఢ విశ్వాసంతో మీరా తండ్రితో కలసి శ్యాం దగ్గరకు ప్రయాణమైంది...

శ్యాం ఇంటికి చేరుకొన్నాక తండ్రీ-కూతురు కొంచెం తటపటా యించారు లోనికెళ్ళడానికి... ఇల్లు చూడటానికి చాలా ముచ్చటగా వుంది ... వెల్లవేసి వుండటంతో ఎంతో పరిశుభ్రంగా అగపడుతోంది.. వరండాలో ఈజీఛైర్‌లో నడివయసులో

# జీవితాన్ని చుంబించాను

జీవితాన్ని చుంబించాను
ఎద ఎర్రని పెదాల నది.
ఈ అనుభవం జిహ్వకు
అమృతపు పెదవి అందలేదు -
హాలహాలపు టాశ్లేషం తప్ప.
సుఖ స్వప్న పారవశ్యంలో
పరుగెత్తాను ఏటి కడ్డంగా.
చిరు గాలితో చేయి గలిపి
పరిమళం పరువాన్ని దోచాను.
ఈ లోకం నేలను ఎంత తవ్వినా
ఆనందం నీళ్ళు పడనే లేదు.
జీవితం చాలా లోతైన బావి
సుఖం సలిలం ఉంది ఎక్కడో-పాతాళంలో-
చాలని బారెడు చేంతాడు ఆశ
ఎన్నిసార్లు ముడివేసినా అందదు -
బ్రతుకు బుంగ గొంతు తడుస్తుందన్న
నమ్మకం కుదరడం లేదు.
జీవన్మందారాన్ని అందుకోలేక
జీవుడి జీవనాడి శృతిచేస్తున్నాను.
ఇన్‌డెక్సుగాని, గ్లాజరీగాని, లేని గ్రంథం
జీవితం
పనికొచ్చే పాఠం ఏరుకోవటం చాలాకష్టం.
జీవితాన్ని నగ్నంగా చూడవలసివచ్చినపుడు
కళ్ళు చెవులు మూసుకోక తప్పటం లేదు.
శాంతి కావాలన్న వాంఛే
సైతానులా తొలుస్తుందేమో !
నిస్పృహ పుర్రె మంచినీటి బానకింద
గిలకోడిలా గీపెడుతూనే ఉంది.
బాధ లేకుంటే బ్రతక లేనేమో నన్న
పరిస్థితికి నే వచ్చినపుడు
ప్రియాతి ప్రియమైన బాధ నెలా
నలిపి పారేయగలను చిత్తు కాగితంలా -
వ్యథపడటం - బ్రతకటం
బ్రతకటం - వ్యథపడటం
పెనవేసు కున్నాయి
ప్రేయసీ ప్రియుల్లా
విడదీసేది వాటిని
ఒక్కటే -
చావు !

—కె. శివారెడ్డి

ఉన్నాపిత ఒకామె కూర్చొని వుంది...

మీరా తండ్రికేసి ఆదోలా చూసింది. ఆమెకేసి వింతగా చూశారు తండ్రీ కూతురూ. ఆమె ఎవరై వుంటుందని సందిగ్ధంలో పడ్డారు.

"డాక్టర్ శ్యాంగారున్నారా..." అన్నాడు రామనాథం గొంతు పెగల్చుకొని.

"శ్యాంపుకెళ్లారు..." అందామె కళ్ళద్దాలు సర్దుకుంటూ...

"మీరు డాక్టరుగారి బంధువులా..." అంది ఆ అపరిచిత కంఠం. ఒక క్షణం తటపటాయించి రామనాథం "ఔను... మేము బంధువులం... ఆయన వచ్చేవరకూ ఉంటాం.." అన్నాడు.

"మీరెవరో నాకు తెలియదు.. డాక్టర్ బాబుగారు చుట్టాలెవరూ వస్తారనికూడా చెప్పలేదు... మీ రెక్కడైనా వుండి బాబుగారు వచ్చాక రండి." అంది నిర్మొహమాటంగా.

రామనాథం మళ్ళీ జవాబు చెప్పేలోగానే రోజా రంగుగౌను వేసుకున్న చిన్నపిల్ల వచ్చి ఆమెపై కలియబడటం... "ఈ పూలు చూశావా...బళ్లోంచి వచ్చేప్పుడు తీసుకొచ్చాను.. బాగున్నాయి కదూ." అంటూ గారాబంగా చిలకపలుకు పలికింది.

ఆ పిల్లని చూడగానే శ్యాం కూతురే అనుకొంది.

"చూడముచ్చటగా వుంది..." అనుకుంటూ మీరా ఆ పిల్లకేసి చేతులు చాచింది. బిడియంకొద్దీ ఆ పిల్ల వెనుదిరిగి ఆమెకేసి కరుచుకు పోయింది..

"అమ్మా సురేఖా... ఇక రామ్మా..." అంటూ పిల్లను బలవంతంగా లాక్కుని. "ఇక మీరువెళ్ళొస్తారా !... దయవుంచి.." అంటూ తలుపును దఢేలుమంటు మూసింది.

మూసిన తలుపుకేసి విస్మయంగా చూస్తూ వుండిపోయారు రామనాథం- మీరా.

"సరే పద తల్లీ ... యీ రోజు ఇంకెక్కడైనా గడిపి రేపొద్దాం ..." అంటూ రామనాథం మీరాతో వెనుదిరిగాడు.

"ఏం కావాలి బాబూ ..." అన్నాడు నౌకరు ఏవో కూరగాయలతో ఎదురొస్తూ.

"బాబూ- ఒకప్రశ్న అడుగుతాను - ఈయింట్లో పెత్తనం చలాయిస్తున్న ఆవిదెవరో చెప్పుబాబూ! అన్నాడు రామనాథం.

అతడు స్వరం తగ్గించి, యిలా చెప్పేడు — "ఆమె పిల్లలను పెంచే ఆయా ... అమ్మగారు పోయిందగ్గర్నుంచి వుంది. డాక్టరు బాబోరు భార్య చనిపోయినప్పట్నుంచీ...బాబుగోరికి ఆమె అంటె చాలా యిది. యింకేముంది, యిహ నామెగోరు తానే యింటి యజమానురాలనుకుంటూ మమ్మల్నం దర్నీ ఆడలాయిస్తూ అధికారం చెలాయిస్తావుంటది."

"అంతే బాబూ..." అంటూ ముందుకుసాగిపోయాడు రామనాథం.

"పదండి నాన్న ... యిక్కడ నాకు చోటులేదు ... వెళ్లాం పదండి నాన్నా ...' అంది మీరా తండ్రితో ...

మూసిన తలుపులతోనూ, కిటికీలతోనూ ఆ యిల్లు వెక్కిరిస్తున్న ట్లనిపించింది వాళ్ళకు.

ఇంతలో నౌకరు మళ్ళీ వెనక్కువచ్చి "డాక్టరు బాబోరు రేపు సాయంత్రం వస్తారంట ... రేపటి

# ఆసక్తిగొలిపే అద్భుతాలు

## బొగ్గుగనిలో సముద్రం!


తూర్పు జర్మనీలోని రైన్లిక్ బొగ్గుగని ప్రాంతంలోగల డూడా నదీప్రాయలో, రైన్లిక్ విద్యుదుత్పాదక కేంద్రంలోని పెద్ద పెద్ద టర్బో యంత్రాలను చల్లబరచేందుకు గాను ఓ పెద్ద నీటి జలాశయము నిర్మింపబడింది.

ఈ నిర్మాణ సమయంలో తవ్వుయంత్రాల సహాయంతో ఎనిమిదిలక్షలకు పైగా ఘనపు మీటర్ల మట్టిని ఆ ప్రాంతంనుండి తొలగించారు. 250 హెక్టార్ల ప్రాంతంలో అడవిని రూపుమాపి, ఆ ప్రాంతాన్ని నీటితో ముంచెత్తారు.

ఆ ప్రాంతాన్ని స్థానిక ప్రజలు 'రైన్లిక్ సముద్ర' మని పిలుస్తున్నారు. ఈ సంవత్సరం యీ మానవ నిర్మితమైన సముద్రంలో నౌకాయానానికి ఏర్పాట్లు జరుగుతాయి. ఇదొక యాత్రా కేంద్రంగా మారబోతోంది.

## ధృవప్రాంతంలో నిమ్మచెట్లు!

సామాన్యంగా ఉష్ణప్రాంతంలో పెరిగే నిమ్మచెట్లు యిప్పుడు ఆర్కిటిక్ ధృవ ప్రాంతంలోకూడా పెరుగుతున్నాయి. కృత్రిమ వాతావరణం కల్పింపబడిన ఏ గాజు గదుల




లోనో కాక, సహజ గుహాలలో అవి పెరుగుతున్నాయి

పర్వతోపరితలంపై మంచుతుపానులు రేగుతూంటాయి. మంచుపెళ్ళలు పెళపెళ మంటూంటాయి. ఉత్తర దిశగా ప్రసరించే కాంతులు ఆకాశపు వీధులను కొలుస్తూంటాయి. అయితే ధృవగర్భంలో మటుకు వెచ్చగా ఉంటుంది. అక్కడ నిమ్మచెట్లు మాత్రమే కాకుండా బ్రెజిలులో పెరిగే రకం కాఫీచెట్లూ, గులాబీవగైరా పూలమొక్కలు కూడా పెరుగుతాయి!

## పెరిగే పర్వతాలు!

ప్రాణులే కాదు పర్వతాలుకూడా పెరుగుతాయి!

ఉదాహరణకు తూర్పు సైబీరియాలోని పర్వతాలు సంవత్సరానికి నాలుగునుండి ఆరు మిల్లీమీటర్ల ఎత్తు పెరుగుతున్నాయి. పర్వత



శిఖరాలు అయిదు వందల మీటర్లనుండి, వెయ్యి మీటర్లదాకా పెరిగినా భూమి నిశ్చల స్థితికి భంగం రాదని విజ్ఞానశాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

## అంధుల సౌకర్యార్థం మాట్లాడే పుస్తకాలు!

పోలండు ముఖ్య పట్టణమైన వార్సా నగరంలో మాట్లాడే పుస్తకాలను రికార్డుచేసే కేంద్రమొకటి పదేళ్ళుగా పనిచేస్తోంది. సాహిత్య గ్రంథాలు అక్కడ నిపుణులచేత రికార్డుచేయబడుతూ ఉంటాయి. బ్రెయిలీలిపితో పరిచయంలేని అంధులకు, టేపురికార్డు చెయ్యబడిన పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ప్రపంచంలో అన్ని దేశాలతో పోలిస్తే, పోలండులోని పోలిష్ అంధుల సమాజం రికార్డుచేసిన పుస్తకాల సంఖ్య అధికం అని తెలుస్తోంది.

## గాలిలో విటమిన్లు

తోటల్లో నేమి, అడవుల్లోనేమి మనిషి గాలి పీలుస్తున్నప్పుడు కొన్ని విటమిన్లుకూడా పీలుస్తున్నాడన్నమాట. శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం, ఒక ఘనపుమీటరు 'తోట' గాలిలోగాని, 'అడవి'గాలిలోగాని కొన్ని మిల్లీగ్రాముల విటమిన్లుంటాయట!

— 'రాజేష్'

దాకావుంటే,మీరు బాబుగార్ని కలవాలంటే కలుసుకోటానికి వీలుంటది." అని రామనాథంగారి చెవిలో వూదేడు ...

"మీరా...శ్యాంను కలిస్తే బాగుంటుందేమో!" అన్నాడు రామనాథం కూతురు కేసి చూచి.

"ఏం లాభం నాన్న?" అంది మీరా. ఆమె కళ్ళల్లో నీరు సుడులు తిరుగుతోంది ... చదువు సంస్కారం లేని ఓ పనిమనిషిని తన భర్త చేర దీయడం ఆమెకు ఆందోళన కలిగించసాగింది...

"అన్ని సంగతులు పూర్తిగా మనకు తెలియవు. ఆ నౌకరు చెప్పిన మాటలు తప్ప. శ్యాంనే కలుసుకుంటే అతని వుద్దేశ మేమిటో అతనే స్వయంగా చెబుతాడుగా -" అన్నాడు రామనాథం.

"నే నేం చెప్పలేను ..." అంది మీరా వేడి నిట్టూర్పులతో.

"శ్యాంను కలుసుకోటానికి నీకేమైనా అభ్యంతరం లేదుగా-" అన్నాడు రామనాథం.

"మీ యిష్టం...నాన్న..." అంది మీరా-

శ్యాంను కలుసుకుందామన్న వుద్దేశంతో అర్రాత్రి లాడ్జింగ్‌లో మకాం పెట్టారు తండ్రీ, కూతురూ. ఆ లాడ్జి రైల్వే స్టేషనుకు చాలా దగ్గర. దాని వెనకవైపునే బస్సు స్టాండింగు. పగలూ రాత్రి కూడా వారక్కడ నిద్ర పోలేక పోయారు. చుట్టు ప్రక్కల ఒకటే రణగొణ ధ్వని కావడంతోనూ - వాళ్ళ హృదయాల్లో అలుముకొని ( ఆందోళన రానురాను ఎక్కువౌతుండడంవ. వారికి కంటిపై కునుకురావడం కష్టమైంది.

తెల్లబోయిన మనసుతోను, ఆందోళనా పూరిత హృదయంతోను మీరా తన తండ్రితో శ్యాం ఇంటికి అనుసరించింది...అపుడే శ్యాం క్యాంప్ నుండి వచ్చినట్లున్నారు...ప్రయాణం చేసివచ్చి షర్టు కూడా విప్పకముందే ఎదురుగా వచ్చి నిలబడ్డ మీరాను - అమె తండ్రిని చూచి ఆశ్చర్యపోయాడు—

"ఇక్కడికెందుకొచ్చారు?" అన్నాడు కటువుగా శ్యాం.

"మీరా యిక్కడ వుందామని వచ్చింది - నీ భార్యను నీ కప్పగించి పోదామని వచ్చాను." అన్నాడు రామనాథం.

"అది జరిగే పనికాదు ..." అన్నాడు శ్యాం దృఢంగా.

"ఏం...? ఎందుకని...? నిన్ను పెళ్ళిచేసుకున్నప్పుడు ఆమే యిక్కడ ఎందుకుండకూడదు...?" అన్నాడు రామనాథం కటువుగా.

ఒక్క నిమిషం ఆలోచించి... "మీ అమ్మాయంటే నాకేం ద్వేషంలేదు ... కాని నే నామెతో కాపురం చేయలేను..." అన్నాడు శ్యాం.

"ఎందుకని...?"

"బలవంతాన ఆమెను పెళ్ళిచేసుకోవాల్సి వచ్చింది.. అంతే గాని..."

"అయితే అది అమె తప్పా...?"

"అందులో ఆమె తప్పు లేదని నాకు తెలుసు. కాని నా మనసు చాలా బలహీనమైంది.. నేను..."

"తప్పుచేసింది మీ తండ్రి అయితేదానికి ప్రతిఫలంగా ఏమీ తెలియని ఒక అమాయకపుపిల్ల బాధపడినా మీకేం పట్టదన్నమాట —" అన్నాడు రామనాథం.

"నేనేం చేయలేను. మా పెళ్ళివల్ల నా రెండో భార్య జయకు ఎంత ఆందోళన, బాధ కలిగాయో మాత్రం నేను మర్చిపోను.... దానివల్ల ఆమె పొందాలనుకొన్న సంతోషం పొందకుండానే చిన్న వయసులోనే నన్ను విడిచిపెట్టి కన్నుమూసింది." అని మీరాకేసి విశ్చలంగా చూసి వూరుకున్నాడు శ్యాం. మీరా చేతులతో ముఖం కప్పుకొంది...

రామనాథం శ్యాం చెంప ఛెళ్ళుమనిపించాడు.

"పెళ్ళిచేసుకొని అమాయకపు పిల్లనిచేసి వదలిపెట్టగానే నీ పని అయిపోయిందనుకున్నావా ..?" అన్నాడు తను ఉక్రోషంగా—

శ్యాం చేతులూపుకుంటూ తన్ను తాను సంబాళించుకున్నాడు.

"నేనేం చేయలేను. నేను పొరపాటుచేశాను. జరిగిందేదో జరిగిపోయింది. నన్ను మరచిపొండి"

"నీవు చెప్పేమాటలు ఇవేనా..?" అన్నాడు రామనాథం.

"మీరాతో నేను జీవితం సాగించలేను. అది నా వల్ల అయ్యేపనిగాదు. ఆమెకు విడాకులివ్వటానికి నేను సిద్ధం.. ఆమె కేమైనా కొంత డబ్బు కావాలంటే యివ్వటానికికూడా నా కిష్టమే.." అని మౌనం వహించాడు శ్యాం ...

"మీ డబ్బు నాకే మక్కరల్లేదు - దయవుంచి ఆ మాట అనకండి" అంది. మీరా స్వరంలో సహజసిద్ధమైన గర్వం పుట్టిపడింది. "మీరు - మీ ప్రేమ ... ఆదరం మీ భార్యగా నాకో స్థానం... కావాలని కోరుకున్నానేగాని డబ్బుగురించిన ఆలోచనేరాలేదు-అందులో ఏఒక్కటీసాధ్యపడేట్లులేవు.

"పదండి పోదాం ... యిక్కడ వుండి మనం సాధించే దేమీలేదు ..." అంది మీరా తండ్రికేసి తిరిగి. ఆమెను వాకిడా మనుకున్న తండ్రికి ఆ క్షణంలో మీరా...స్త్రీజాతి గర్వమూ - ఆత్మవిశ్వాసమూ మేళవించిన వ్యక్తిలా గోచరించింది. తాళిగట్టిన భర్తే కాదని కాలదన్నినప్పుడు ఆమెమాత్రం అతనితో ఎందుకుంటుందని మనసులో సమాధానపరచుకొని ఆమె ననుసరించేడు రామనాథం.

ఆ రోజే జీవితానికో మలుపుగా భావించింది మీరా... భవిష్యత్తును క్రొత్తదనంతో నింపుకోవాలని నిశ్చయించుకొంది ...

* * *

ఇంతలో నేను చూస్తున్న రిజిష్టరు టేబిలుపై పెట్టాను, ఆ శబ్దానికి మీరా గతస్మృతులనుండి యీలోకానికి ఒక్కసారిగా వూడిపడింది.

"మగవాడు తెలివితక్కువవాడైనాఅయివుండాలి- లేకపోతే నీతినియమాలు లేనివాడైనాఅయివుండాలి - బహుశః ఆ రెండు లక్షణాలు కలవాడైనా అయివుండాలి .." అన్నాను ఇంకో రిజిష్టరు అందుకొంటూ.

"ఎవరు..? ఏమిటి మీరనేది...?" అంది మీరా ఆశ్చర్యంగా.

"మీ భర్త... మీరాలాంటి అందాల బరిణెను కాదన్నఅతని వాలకంచూస్తే నాకు చాలాఆశ్చర్యం కలుగుతోంది సుమా..."

"ఆయన్ని మనం ద్వేషించక్కర్లేదనుకుంటాను ...ఎవరికేది యిష్టమో కాదో చెప్పటం చాలా కష్టం ... ఆయన ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకోకుండా నేను అడ్డుపడ్డానని ఆయన భావించారు. అందుకని నేనంటే యిష్టంలే దాయనకు-" నిర్లిప్తంగా అంది మీరా—

"అతని దృక్పథం అధర్మ మార్గంలో పడింది ... ఇంకెవరినో ప్రేమించిన అతను మిమ్మల్ని పెళ్ళి చేసుకోకుండా వుండాల్సింది. అన్యాయం జరిగిం దెవరికి ఇపుడు -? మీకేగా?" అన్నాను.

"ఆయన దృక్పథం అధర్మమార్గంలోనే పడింది — కాని అది అస్వాభావికమైన దేమీ కాదు... ఏమైనా ఆయన్ని గూర్చి మనకు దేనికి...? మీరు ఇంకా ఆ పెండెన్ను రిజిష్టర్లూ,క్యాష్‌బుక్కు చూడాలి" అంది మీరా హుందాగా ఒక్క క్షణమాగి. నిశ్చలంగా వున్న ఆమె చూపుల్లోని నిర్మలత్వంలో పసిడికాంతులు ఒక్కసారిగా మెరిశాయి. ★

